ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.12.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఈరోజు న్యూఢిల్లీలో చర్చలు జరుపుతారు.

2. భారత్ , రష్యా బంధం ఏ దేశానికీ వ్యతిరేకం కాదని రెండు దేశాల జాతీయ ప్రయోజనాల కోసమేనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు.

3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు నుండి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు.

4. తమిళనాడు , పుదుచ్చేరి, కారైకల్‌లలో ఈరోజు ఉరుములు , మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురైస్ అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలిపింది

**RUSSIAN PREZ VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఈరోజు న్యూఢిల్లీలో చర్చలు జరుపుతారు. ఇరు దేశాల నాయకులు ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షిస్తారు . ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకుంటారు. చర్చల అనంతరం వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్య సంరక్షణ, విద్య, సంస్కృతి, మీడియా వంటి రంగాలతో సహా అనేక ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశం ఉంది . 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర

సమావేశంలో పాల్గొనేందుకు భారత్ కు వచ్చిన పుతిన్ నిన్న సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ ఉదయం రాష్ట్రపతి భవన్‌లో రష్యా అధ్యక్షుడికి స్వాగతం పలుకుతారు. రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తారు. సాయంత్రం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , రష్యా అధ్యక్షుడి కి గౌరవార్థం విందును ఏర్పాటు చేస్తారు. 2024-25లో ద్వైపాక్షిక వాణిజ్యం 68 బిలియన్ డాలర్లకు పైగా ఉం డగా, 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరువురు నాయకులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

NSD

**PUTIN - INTERVIEW**

భారత్, రష్యా బంధం ఏ దేశానికీ వ్యతిరేకం కాదని రెండు దేశాల జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికేనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. భారత పర్యటనకు ముందు పుతిన్ ఒక టీవీ ఛానెల్‌తో మాట్లాడారు. `అంతర్జాతీయ మార్కెట్లో భారత్ ఎదుగుదలను కొంత మంది జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే రష్యాతో సంబంధాలను అడ్డు పెట్టుకుని భారత్ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రష్యా నుండి భారత్ ముడి చమురును కొనుగోలు చేయడంపై అమెరికా అభ్యంతరాన్ని తిరస్కరిస్తూ , రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసే హక్కు అమెరికాకు ఉంటే , భారతదేశానికి అదే హక్కు ఎందుకు ఉండకూడదని పుతిన్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఒత్తిడికి లొంగిపోయే వ్యక్తి కాదని, భారత ప్రజలు తమ నాయకుడిని చూసి గర్వపడాలని పుతిన్ అన్నారు.

NSD

**GUJARAT - AMIT SHAH**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు నుండి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా అహ్మదాబాద్ , గాంధీనగర్, వావ్ థరాడ్ , బనస్కాంతలలో పలు కార్యక్రమాలకు హాజరవుతారు. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక సదుపాయాలు, పలు ప్రాజెక్టులను అమిత్ షా ప్రారంభిం స్తారు. అహ్మదాబాద్‌లోని GMDC

గ్రౌండ్‌లో స్వదేశీ జాగరణ్ మంచ్ నిర్వహించే స్వదేశోత్సవ్ ప్రారంభించి, NABARD-IAMAI ఎర్త్ సమ్మిట్ 2025-26లో ప్రసంగిం స్తారు. తరువాత , గాంధీనగర్‌లో కొత్తగా నిర్మించిన రైల్వే ఓవర్‌బ్రిడ్జి, అండర్‌బ్రిడ్జి, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో సహా అనేక ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. గాంధీనగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో సహా పలు ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. సంసద్ స్పోర్ట్స్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమానికి అమిత్ షా హాజరవుతారు.

NSD

## FUR. REV. INDIA-RUSSIA- DEFENCE

ప్రపంచంలో అస్థిరత్వం ఉన్నప్పటికీ భారత్-రష్యా మధ్య సంబంధాలు మరింత లోతు గా కొనసాగుతున్నాయని రక్షణ మంత్రి రా జ్ నాథ్ సింగ్ అన్నారు . రష్యా భారత్ కు ప్రత్యేక , వ్యూహాత్మక భాగస్వామి అని ఆయన అభివర్ణించారు. న్యూఢిల్లీలో నిన్న రష్యా రక్షణ శాఖ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్‌తో కలిసి 22వ భారత్-రష్యా సైనిక, సాంకేతిక సహకారం అంతర్ ప్రభుత్వ కమిషన్ మంత్రివర్గ సమావేశానికి సహ అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

**బైట్-రాజ్‌నాథ్ సింగ్**

**NSD**

### GOYAL- INDIA RUSSIA FORUM

భారత్-రష్యా మధ్య ప్రత్యేక, కీలకమైన వ్యూహాత్మక భాగస్వామ్యం కాల పరీక్ష ను ఎదుర్కొని నిలబడిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన భారతదేశం-రష్యా వాణిజ్య వేదిక నుంచి గోయల్ ప్రసంగిస్తూ ... ఈ సంబంధం దశాబ్దాలుగా అచంచలమైన సంఘీభావానికి నిదర్శనంగా నిలిచిందని , మారుతున్న ప్రపంచంలోని అస్థిరత్వాలను సహిస్తోందని గోయల్ అన్నారు.

బైట్- పియూష్ గోయల్

**NSD**

**NADDA - TB MUKHT BHARAT**

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవన్ సముదాయంలో బీహార్ పార్లమెంటు సభ్యులతో ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 2015 - 2024 సంవత్సరాల మధ్య కాలంలో దేశంలో టిబి 21 శాతం తగ్గుదల నమోదైందన్నారు. టీబీ నిర్మూలనలో బీహార్ సాధించిన పురోగతి దేశ జాతీయ పురోగతిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిం చిందని అన్నా రు. నిక్షయ్ శిబిరాల ద్వారా టిబి నిర్మూలన కోసం జిల్లా , బ్లాక్ స్థాయిలో టిబి సేవల బలోపేతం కోసం ఎంపీలు నాయకత్వం వహించాలని మంత్రి కోరారు. రాజకీయ నాయకులు , ప్రజల సమిష్టి సంకల్పంతో టిబి ముక్త్ భారత్ సాధ్యమవుతున్నదని మంత్రి చెప్పారు.

NSD

**SHIVRAJ- NHB**

న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఉద్యానవన బోర్డు - 33వ సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షత వహించారు. ఈ బోర్డ్ పథకాల అమలు పారదర్శకంగా ఉండాలని, రైతులకు సకాలంలో సబ్సిడీలు అందించాలని చౌహాన్ అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం పాడైపోయే ఉద్యానవన ఉత్పత్తుల కోసం ప్రత్యేక ప్రణాళికా రూపొందించాలన్నారు. రైతులకు నష్టాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జాతీయ ఉద్యానవన బోర్డు – రాష్ట్రాలు, ప్రాంతాల వారీగా రోడ్‌మ్యాప్‌లను సిద్ధం చేయాలని, రైతుల ప్రయోజనం కోసం పూర్తి స్థాయిలో పని చేయాలని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

NSD

**PAR-ONE NATION ONE ELECTION**

ఒక దేశం, ఒక ఎన్నికపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశం బిజెపి ఎంపి పిపి చౌదరి అధ్యక్షతన జరిగింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి , 23వ లా కమిషన్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ దినేష్ మహేశ్వరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. కమిటీ ప్రతి అంశాన్ని పరిశీలిం చి సిఫార్సును చేస్తుందని చౌదరి అన్నారు. ఒకే దేశం - ఒక ఎన్నిక ఆర్థిక , పాలనా పరంగానే కాకుండా దేశ ప్రయోజనాలకు సంబంధించినదని చెప్పారు. ఒక దేశం, ఒక ఎన్నిక బిల్లును గత సంవత్సరం డిసెంబర్‌లో సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సూచించగా ఈ సంవత్సరం వర్షాకాల సమావేశంలో, ఈ బిల్లుపై కమిటీ నివేదిక పదవీకాలాన్ని పొడిగించాలని లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన విషయం తెలిసిందే.

NSD

## FISHERIES - INDIA-RUSSIA

23వ భారత్ -రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో భాగంగా రష్యా వ్యవసాయ మంత్రి ఆక్సానా లూట్‌తో - కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ న్యూఢిల్లీలో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. సముద్ర చేపల వేట నౌకలు , ఆక్వాకల్చర్, ప్రాసెసింగ్‌తో సహా పరిశోధన , విద్య తదితర రంగాల సహకారంపై ఇరుదేశాలు ఈ సమావేశంలో దృష్టి సారించాయి. 2024-25లో దాదాపు 7 బిలియన్ US డాలర్ల విలువైన చేపలు , మత్స్య ఉత్పత్తులను భారత్ రష్యాకు ఎగుమతి చేసిందని సింగ్ చెప్పారు. రొయ్యలు , ట్యూనా, పీత, కటిల్ ఫిష్ వంటి ఉత్పత్తులు రష్యాకు ఎగుమతులు చేశామన్నారు. వ్యవసాయ , మత్స్య, పాడి రంగాల అభివృద్ధి కి తమ సహకారం ఎప్పుడు ఉంటుందని రష్యా వ్యవసాయ మంత్రి ఆక్సానా తెలిపారు.

NSD

### OPERATION SAGAR BANDHU

తుఫాను ప్రభావిత ప్రాంతంలో అవసరమైన కనెక్టివిటీని పునరుద్ధరించడానికి ఆపరేషన్ సాగర్ బంధు కింద 65 టన్నుల బెయిలీ వంతెనను శ్రీలంకలోని కొలంబోకు తరలించారు. Mi-17 V5

హెలికాప్టర్లు 6 టన్నుల సహాయ సామగ్రిని పంపిణీ చేశాయని , 24 మంది ప్రాణాలతో బయటపడిన వారిని తరలించాయని రక్షణ మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలియజేసింది. భారత సాయుధ దళాలు శ్రీలంకలోని స్థానిక అధికారులకు కొనసాగుతున్న మానవతా సహాయం , విపత్తు సహాయ చర్యల ద్వారా మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొంది.

NSD

**KERALA SABARIMALA**

కేరళలోని శబరిమల ఆలయంలో త్రికార్తీక దీపం లో భాగంగా నిన్న ప్రత్యేక దీపారాధన నిర్వహించి, సాంప్రదాయ దీపాలను వెలిగించారు. స్వామిని వేలాది మంది భక్తులు దర్శనం చేసుకున్నారు.

NSD

**CHHATTISGARH MAOISTS**

ఛత్తీస్‌గఢ్, బీజాపూర్ జిల్లాలోని బైరామ్‌గఢ్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల సంఖ్య 18కి పెరిగింది. వీరిలో తొమ్మిది మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఘటనా స్థలంలో ఒక LMG, AK-47 రైఫిల్ , SLR, INSAS రైఫిల్, ఒక రాకెట్ లాంచర్, గ్రెనేడ్‌లు, రేడియోలు, స్కానర్లు, మావోయిస్టు సాహిత్యం , పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో అమరులైన ముగ్గురు భద్రతా సిబ్బందికి పోలీసు లు నివాళులర్పించారు. గాయపడిన ఇద్దరు సిబ్బంది రాయ్‌పూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

NSD

**EVE IMD-WEATHER**

జార్ఖండ్‌లో రాగల రెండు రోజులు చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశాలో రేపటి వరకు దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో ఈరోజు ఉరుములు , మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది

NSD

**SHUKLA::DIVYA MP-I 05.12.2025**
**RUSSIAN PREZ VISIT**

Prime Minister Narendra Modi will hold talks with Russian President Vladimir Putin in New Delhi today. Both leaders will review progress in bilateral relations and exchange views on regional and global issues of mutual interest. A number of agreements are expected to be signed following the talks, including in areas related to trade, economy, healthcare, academics, culture and media. President Putin arrived in New Delhi last evening on a state visit to India for the 23rd India-Russia Annual Summit. He was received warmly by Prime Minister Modi at the airport.

The Russian President will be accorded a ceremonial reception at Rashtrapati Bhawan this morning. The visiting dignitary will pay his respects to Mahatma Gandhi by laying a wreath at Rajghat. In the evening, President Droupadi Murmu will receive the Russian President and host a banquet in his honour. Our correspondent reports that India and Russia are celebrating 25th anniversary of the declaration of their Strategic Partnership.

**(V/C-ENG SUPARNA/HINDI ANUPAM)**

***Over the last eleven years, Prime Minister Modi and President Putin have met 19 times. Annual Summit is the highest institutionalised dialogue mechanism between the two countries. Prime Minister Modi received the Order of the Holy Apostle Andrew the First, which is the highest Russian state honour in July last year. Bilateral trade stood at a record high of over 68 billion dollars in 2024-25. Both leaders have set a target of increasing bilateral trade to 100 billion dollars by 2030. The two countries are cooperating closely on Gaganyaan Mission, which is India's first human spaceflight program. Consulates General of India were recently inaugurated in Kazan and Yekaterinburg. President***

***<u>Putin's visit will provide an opportunity for the leadership of India and Russia to set the vision for strengthening the Special and Privileged Strategic Partnership between the two nations. Suparna Saikia, Akashvani News, Delhi.</u>***

**CB/SUPARNA/0345**

**SHUKLA MP-I 05.12.2025**

**PUTIN - INTERVIEW**

Russian President Vladimir Putin has said that India-Russia collaboration is not directed against any country and it is solely aimed at safeguarding the national interests of the two nations. In the context of India's energy ties with Russia, Mr Putin said, certain "actors" dislike New Delhi's growing role in international markets in view of its close relations with Moscow and these elements are aiming to constrain India's influence for political reasons by imposing "artificial obstacles". Referring to Western sanctions against Moscow, Russian President said, his country's energy cooperation with New Delhi largely remains unaffected. He was talking to a TV channel, ahead of his 2-day visit to India. Rejecting Washington's objection to India procuring crude oil from Russia, Mr Putin said, if the US has the right to buy Russian fuel, why shouldn't India have the same privilege. Russian President said that India cannot be treated the way it was several decades back. Mr Putin said, Prime Minister Modi is not someone who succumbs to pressure easily and Indian people should be proud of their leader. Mr Putin said, Russia is not simply selling defence technology to India but it is sharing it with New Delhi.

**PTI/0447**

**SHUKLA::DIVYA MP-I 05.12.2025**

**GUJARAT - AMIT SHAH**

Union Home Minister Amit Shah is on a three-day visit to Gujarat beginning today. During his day visit, Mr Shah will attend several programme in Ahmedabad, Gandhinagar, Vav Tharad and Banaskantha. Mr Shah is also expected to inaugurate several key infrastructure and public amenity projects of Ahmeadabad Municipal Corporation. We have a report:

**(V/C-APARNA)**

"***<u>Mr Shah will begin his day with the inauguration of Swadeshotsav, the event organised by Swadeshi Jagaran Manch at the GMDC Ground in Ahmedabad. Thereafter, the Minister is</u>***

***scheduled to address the NABARD-IAMAI Earth Summit 2025-26. This two-day Summit focuses on the theme of 'Empowering Rural Innovation for Global Change' and the vital role of cooperative societies in India's rural growth. Later, the Minister will dedicate several public amenities and civic projects in Gandhinagar, including a newly constructed Railway Overbridge and an Underbridge Sports Complex. Mr. Shah will also inaugurate a Primary Health Centre and several other public welfare projects in his Gandhinagar Lok Sabha constituency. The Minister will also attend the closing ceremony of the Sansad Sports Festival, followed by the inauguration of the Ahmedabad Shopping Festival. Aparna khunt//Akashvani News//Ahmedabad."***

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0510 HRS.**

**GAURAV:HC**

**EP-I 04.12.2025**

**NADDA - TB MUKHT BHARAT**

Union Health Minister Jagat Prakash Nadda today chaired a high-level interaction with Members of Parliament from Bihar at the Extended Parliament House Annexe in New Delhi to accelerate momentum towards a TB-Mukt Bharat. Addressing the gathering, Mr Nadda highlighted the country's accelerated progress in Tuberculosis (TB) elimination, noting that the nation has recorded a 21 percent decline in TB incidence between 2015 and 2024. He emphasised that Bihar's significant advancements in screening, community-level outreach, and patient support will play a pivotal role in strengthening India's national progress. The Minister further urged MPs to assume leadership in driving Jan Andolan for TB elimination by promoting early detection through Ni-kshay Shivirs and strengthening oversight of quality TB services at district and block levels. He added that TB Mukt Bharat is not just a health initiative but a people-led movement, powered by collective will and proactive political stewardship.

**SHIVANG/ 2028 HRS**

**S N DAS::MS NP-I 04.12.2025**

**SHIVRAJ- NHB**

Minister of Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan today chaired the 33rd meeting of National Horticulture Board (NHB) in New

Delhi. During the meeting, Mr Chouhan said that implementation of schemes of NHB should be timely, transparent, and farmer-centric, with subsidies provided to farmers on time and no complaints in this regard. He emphasised on developing a special strategy for perishable horticulture produce in farmers' interest to increase their shelf life, prevent losses to farmers, and run awareness programs to avoid damage. The Minister further instructed special focus on quality planting material, post-harvest management, and productivity enhancement. Mr Chouhan said, the NHB should prepare state-wise and region-wise roadmaps and work with full strength for farmers' benefit.

**<><>SHIVANG/SAUMYA/2255 HRS**

**SHUKLA MP-I 05.12.2025**

**FISHERIES - INDIA-RUSSIA**

On the side lines of the 23rd India-Russia Annual Summit, Minister of Fisheries, Animal Husbandry and Dairying, Rajiv Ranjan Singh held a bilateral meeting with Russian Agriculture Minister Oxana Lut, in New Delhi yesterday. The Ministry of Fisheries, Animal Husbandry and Dairying informed that during the meeting, both the sides discussed mutual trade in fisheries, animal and dairy products, resolving market access issues, and fast-tracking establishment listings for exports. It added that the discussions also focused on collaboration in research, education and emerging aquaculture technologies, including deep-sea fishing vessels, aquaculture emerging technologies and processing.

On the occasion Mr Singh emphasized that India exported fish and fishery products worth around 7 billion US dollars in 2024-25, including 127 million US dollars to Russia. He underlined the potential to diversify exports to Russia with products such as shrimp, prawns, mackerel, sardines, tuna, crab, squid, and cuttlefish.

Meanwhile, Russia's Agriculture Minister Oxana Lut also informed about Russia's readiness to cooperate in fisheries, animal husbandry and dairy sectors building on the successful history of agricultural collaboration.

**CB/ROHAN/SAUMYA/AMAN/0410**

**GAURAV:HC EPP 04.12.2025**

**PAR-ONE NATION ONE ELECTION**

A Joint Parliamentary Committee (JPC) meeting on One Nation One Election was held today under the chairmanship of BJP MP PP Chaudhary at the Parliament House complex. Former Supreme Court judge and Chairperson of the 23rd Law Commission of India Dinesh Maheshwari also participated in the meeting. Talking to the media, Mr. Chaudhary said that the committee will make its recommendation after considering everything. He stressed that the concept of One Nation One Election is in the interest of the country as it will solve many problems, whether it is the economic aspect or the governance.

**(S/B- PP Chaudhary**
**https://x.com/ANI/status/1996563029039751467)**

The One Nation, One Election bill was referred to the Joint Parliamentary Committee in December last year. In the Monsoon Session this year, the Lok Sabha accepted a motion to extend the tenure of the Joint Parliamentary Committee's report on the One Nation, One Election Bill.

**<><><> Bhupendra/Anand/ MAIL/1929 HRS**

**GAURAV:HC EP-I 04.12.2025**

**KERALA SABARIMALA**

Trikarthika Deepam was celebrated at the hill shrine of Sabarimala in Kerala today. A special deeparadhana was performed in the evening, during which traditional lamps were lit. By 5 p.m., more than 64,000 devotees had visited the shrine and performed darsan.

**<><>Smithy M Palluruthy, Thiruvananthapuram, MAIL, 2018 HRS**

**TRIPTI EP-I 04/12/2025**

**EVE IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast cold wave conditions over Jharkhand for the next two days. According to IMD, dense fog conditions are likely to prevail over Himachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura and Odisha till Saturday. The Met Department informed that heavy rainfall and thunderstorms accompanied with lightning is expected over Tamil Nadu, Puducherry and Karaikal. tomorrow. Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the Poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the region was recorded at 310 as of

7 PM today.

**<><>ISHANI/ROHAN/1908**

**TRIPTI:HC EP-I 04.12.2025**

**CHHATTISGARH MAOISTS**

In Chhattisgarh, the number of Maoists killed in yesterday's encounter in the Bhairamgarh area of Bijapur district has risen to eighteen. These include nine women cadres. Security forces recovered an LMG, AK-47 rifle, SLR, INSAS rifle, a .303 bore gun, a rocket launcher, and grenades, radios, scanners, Maoist literature and a large quantity of explosive material from the encounter site. Three security personnel were also martyred in this encounter. They were paid homage today at the newly established police lines in Bijapur. Meanwhile, two personnel injured in the encounter are undergoing treatment at a hospital in the state capital, Raipur.

<><>**VIKALP SHUKLA, RAIPUR, MAIL, 1918**